క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరికలు



జలదంకి: మండలంలోని చామదల గ్రామంలో టీడీపీ నేత సోము సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. చామదల గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు వంటేరు లక్ష్మీనరసారెడ్డి, దేవరపల్లి విజయ్‌రెడ్డి, పసుపులేటి ప్రసాద్, దేవండ్ల జయరామ్, వేలమూరి మహేశ్వరరెడ్డి, చేజర్ల హరిబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీఎం నియామకం

ఉదయగిరి: ఉదయగిరి ఆర్టీసీ డిపో ఇన్‌చార్జి మేనేజర్‌గా రమేష్‌కుమార్‌ను ఆ శాఖ ఉన్నతాధికారులు నియమించినట్లు ఉత్తర్వులు అందాయని అసిస్టెంట్ మేనేజర్ నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ కుమార్ విజయవాడలోని ప్రజా రవాణా సంస్థ కార్యాలయంలో మెకానికల్ విభాగంలో ఏఈగా పనిచేస్తూ ఇక్కడికి ఇన్‌చార్జి డీఎంగా నియమితులయ్యారు. త్వరలో ఆయన బాధ్యతలు చేపడుతారని తెలియజేశారు.

వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండండి



ఆశా కార్యకర్తలకు సూచనలు చేస్తున్న జిల్లా మలేరియా నివారణాధికారి

సంగం: రానున్న వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశముందని, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మ తెలిపారు. సంగం ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శ్రీనివాసులురెడ్డితో కలిసి మంగళవారం వైద్యసిబ్బందితో సమావేశమయ్యారు. ప్రతి ఆశా కార్యకర్త గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలు సైతం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ఉదయగిరి రూరల్: మండలంలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యవంతంగా ఉండేందుకు సహకరించాలని ఎంపీడీఓ అప్పాజీ అన్నారు. మండలంలోని గండిపాళెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న తడి, పొడి చెత్త సేకరణను ఆయన మంగళవారం పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. అనంతరం మాట్లాడుతూ చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయరాదన్నారు. అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కరీముల్లా, పంచాయతీ కార్యదర్శి ఆవుల వెంకటరమణయ్య, వెల్ఫేర్ సహాయకుడు మల్లికార్జున పాల్గొన్నారు.

చిన్నారుల గ్రోత్ నమోదు తప్పనిసరి

సీతారామపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువులను పోషణ్ ట్రాకర్ యాప్‌తో పాటు, రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్.షాను అన్నారు. ఆమె రంగనాయుడుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ, పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తూ, ప్రీ స్కూల్ హాజరు పెరిగేలా చూడాలన్నారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

చేజర్ల ఎంఈఓగా ఇందిర



సోమశిల: చేజర్ల మండల నూతన విద్యాశాఖాధికారి-1గా జి.ఇందిర మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో బుచ్చిరెడ్డిపాళెం హైస్కూల్లో విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై చేజర్ల ఎంఈఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.

పోలేరమ్మకు పొంగళ్ల సమర్పణ

ఉదయగిరి రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో పోలేరమ్మ తల్లికి మహిళలు మంగళవారం భక్తిశ్రద్ధలతో పొంగళ్లను సమర్పించారు. ఈ క్రమంలో గ్రామంలో సందడి నెలకొంది.

రాజన్న జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలం

సంక్షేమ సారథికి ఘన నివాళి



ఆత్మకూరు బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఆత్మకూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేశారని, ఆయన జ్ఞాపకాలు ప్రజల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటాయని పార్టీ నాయకులు కొనియాడారు. ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో ఆత్మకూరు పట్టణంలో పార్టీ నాయకులు మంగళవారం వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి భారీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టిన 108, ఆరోగ్యశ్రీ, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ తదితర పథకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఆదిశేషయ్య, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, పంచాయతీ విభాగం బాధ్యుడు బి.రవికుమార్‌రెడ్డి, పార్టీ యూత్ ప్రెసిడెంట్ నాగసుబ్రహ్మణ్యంరెడ్డి, మైనార్టీ నేత పర్వీన్, నేతలు కల్పనారెడ్డి, నోటి వినయ్ కుమార్‌రెడ్డి, తోడేటి మణి, చిల్లారు వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, వాసిపల్లి లక్ష్మీరెడ్డి, మీరామొహిద్దీన్, కొప్పోలు వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లురెడ్డి, జమ్రు, కేవీ రామిరెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి, ఎస్.ప్రతాప్, కృపాకర్ పాల్గొన్నారు.

- వైఎస్సార్ జిల్లా నుంచి ఆత్మకూరుకు వచ్చి స్థిరపడిన నాగేంద్రపురం వాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. పార్టీ నేతలు పాలేటి వెంగళరెడ్డి, కె.రామచంద్రారెడ్డి, గీతాల వేణు, ప్రణీత్, శివ పాల్గొన్నారు.
- **సోమశిల:** అనంతసాగరం మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఎంపీపీ సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ శోభ, నాయకులు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, ఎద్దుల శ్రీనివాసులురెడ్డి, సద్దా రవీంద్రారెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, బట్రెడ్డి నాగేంద్ర, రెడ్డిమల్ల ప్రభాకర్‌రెడ్డి, కేతా రవి, బుట్టి సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి, నరసింహులు, శ్రీరాములు పాల్గొన్నారు.
- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా పార్టీ నేత అక్కలరెడ్డి భాస్కర్‌రెడ్డి అగ్రహారం గ్రామానికి చెందిన డయాలసిస్ బాధితురాలు జయలక్ష్మికి రూ.10 వేలు, పెరాలసిస్ బాధితుడు నారపరెడ్డికి రూ.5 వేలు అందజేశారు.
- **సంగం:** సంగంలోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డితో పాటు పార్టీ నేతలు ఘన నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ దేవసహాయం, రావుల ప్రసాద్‌గౌడ్, పార్టీ నేతలు మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మానికల చందన్‌కుమార్, ఫణికుమార్‌రెడ్డి, కొండయ్య, కూరపాటి ప్రసాద్‌రెడ్డి, ప్రకాష్, శివ, జహంగీర్, వేణు, అంజయ్య, బాలఅంకయ్య ఉన్నారు.
- **సోమశిల:** చేజర్ల మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ బోయిళ్ల మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, ఆత్మకూరు రైతు విభాగం అధ్యక్షుడు ఉగ్గుముడి రఘురామిరెడ్డి, వలంటీర్ విభాగం అధ్యక్షుడు ఒంటేరు సుధీర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటరత్నం నాయుడు, సుందర్రామిరెడ్డి, కృష్ణవేణి, బషీర్, మహమ్మద్ రఫీ, శ్రీనివాస్‌నాయుడు, వెంకటకృష్ణ, రామచంద్రయ్య, వెంకటరెడ్డి, నాగరామసుబ్బారెడ్డి, చిరంజీవి, రసూల్, పాలకొండ రత్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అజ్మీర్, మల్లి, శ్రీహరి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.
- **మర్రిపాడు:** పార్టీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అదేవిధంగా చిన్నమాచనూరు, ఏపిలగుంట గ్రామాల్లో దొంతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఆకుల నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, భూమన శ్రీనివాసులురెడ్డి, నాయుడు హజరత్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బొర్రా సుబ్బిరెడ్డి, జిల్లా యాక్టివిస్ట్ కార్యదర్శి చిట్టెం శ్రీనివాసులు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చెవుల శ్రీనివాసులు, మండల యూత్ అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్ పాల్గొన్నారు.
- **ఆత్మకూరురూరల్:** మండలంలోని మహిమలూరులో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్‌తో పాటు అడ్డబాల నాగేశ్వరరావు నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని ఎంజీఆర్ బస్‌స్టేషన్ వద్ద వైఎస్సార్ విగ్రహం వద్ద సర్పంచ్ చెలిక రమా హరిబాబు, బాబు, తదితరులు నివాళులర్పించారు. బోయలచిరవెళ్ల, గొల్లపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- **అనుమసముద్రంపేట:** మండలంలోని కొండమీద కొండూరు గ్రామంలో పార్టీ నేత దగ్గుమాటి వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.
- **వింజమూరు (ఉదయగిరి):** వింజమూరులోని పాత బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ వర్ధంతిని పార్టీ మండలాధ్యక్షుడు రేవునూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి, నేతలు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, రొడ్డా కొండయ్య, అంకినపల్లి నారసింహారెడ్డి, మలిరెడ్డి విజయ్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాజారెడ్డి, నారసింహారెడ్డి, బయ్యపురెడ్డి విజయ, అంకిరెడ్డి పాల్గొన్నారు.
- ఉదయగిరి మండలంలోని గానుగపెంటపల్లి, వెంగళరావునగర్, కుర్రపల్లి సెంటర్, వింజమూరు మండలం చాకలికొండ, తమిదపాడు, గుండెమడకల గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.
- **సీతారామపురం:** సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో పార్టీ మండలాధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. నాయకులు పీసీ అల్లూరురాజు, రామిశెట్టి తిరుపతయ్య, ముద్దుకృష్ణమరాజు, సర్పంచ్ దుర్గాప్రసాద్, రామచంద్రయ్య, బాలినేని మాబయ్య, ఏనుగుల రూపేష్, దనార్జన్, ఆదోని వెంకటసుబ్బయ్య, కాశి, సతీష్, దంతిక జైపాల్, రవీంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.
- **దుత్తలూరు:** దుత్తలూరు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, కల్చరల్ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కండ్లగుంట వెంకటరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు కండ్లగుంట జయరామిరెడ్డి, దశరథరామిరెడ్డి, రంగయ్యనాయుడు, దయాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చుండి మాచర్ల, పెంచలప్రసాద్, దేవరపాటి సురేంద్ర, గువ్వల సుధాకర్‌రెడ్డి, గిరి, చైతన్య, వేణుగోపాల్‌రెడ్డి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.
- **వరికుంటపాడు:** వరికుంటపాడు మండల కేంద్రంలో వైఎస్సార్ చిత్రపటానికి పార్టీ నేతలు ఘన నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ తిరుపతి నాయుడు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఎర్రా ఓబయ్య, ఉదయగిరి బూత్ కమిటీ అధ్యక్షుడు ఎర్రగూటి చెంచిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మానం మస్తానయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, పార్టీ నేతలు మాగంటి సిద్ధయ్య, కుమ్మిత ప్రతాపరెడ్డి, ప్రభాకర్, నాగభూషణం, వెంకటరత్నం, రోజమ్మ, చెన్నారాయుడు, ఆవులయ్య, నాగరాజు, సిసింద్రీ, ముసలయ్య, నారాయణ, మధు పాల్గొన్నారు.
- **కలిగిరి:** కలిగిరిలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు బొర్రా మస్తాన్‌రెడ్డి, ములకా శ్రీనివాసులురెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కోడూరు కృష్ణారెడ్డి, నాయకులు హజరత్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, అంకిరెడ్డి, మోహన్, శ్రీనివాసులు, ఖాజామొయినుద్దీన్, వేమ నారాయణ, ప్రసాద్ రెడ్డి, రవి, మధు, అనీల్ పాల్గొన్నారు.
- **కొండాపురం:** కొండాపురంలో పార్టీ మండల కన్వీనర్ చిన్ని రవీంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కొమ్మి గ్రామంలో ఎడ్లపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. సత్యవోలు పంచాయతీ అగ్రహారంలో లెక్కల వెంకటరమణయ్య, మార్తాటి వెంకయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. వెంకటసుబ్బయ్య, ఎరజాల మాల్యాద్రి, కోటేశ్వరరావు, మద్దెల శ్రీనివాసులు, దార్ల గోపి, వీరల చంద్రయ్య, దావులూరు మాల్యాద్రి, వాచి మాధవయ్య, షేక్.ఖాజా రహమతుల్లా పాల్గొన్నారు.
- మండలంలోని సత్యవోలు పంచాయతీలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.
- **కావలి (జలదంకి):** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు, పట్టణాధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి వెంకటనారాయణ, జంపాని రాఘవులు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, కలికి ప్రభాకర్‌రెడ్డి, ఇర్ల సురేష్, నాయబ్, కల్యాణి పాల్గొన్నారు.
- **బిట్రగుంట:** బోగోలు పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు, రైతులు పూలమాలలతో నివాళులర్పించారు.
- **దగదర్తి:** మండలంలోని వెలుపోడు ధర్మవరం, బోడగుడిపాడు గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ మండల కన్వీనర్ వెలినేని మహేష్‌నాయుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆత్మకూరు గిరినాయుడు, ఎల్వీ ప్రసాద్, బొడ్డు భాస్కర్‌రెడ్డి, రవి, పందిళ్ల వెంకటరమణయ్య, చలమల శ్రీనివాసులు, భీమ్ రెడ్డి మధుసూదన్‌రెడ్డి, మద్దెల దయాకర్ పాల్గొన్నారు.
- **అల్లూరు:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దండా కృష్ణారెడ్డి, బాలకృష్ణంరాజు, నీలం సాయికుమార్, బీద రమేష్, ఉస్మాన్, తాండ్ర మల్లి, మేడా మాధవ్, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయులు

జలదంకి: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పాలనతో పేదల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చామదలలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో ఆయన మంగళవారం పాల్గొని, రాజన్న విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు వంటేరు లక్ష్మీనరసారెడ్డి, దేవరపల్లి విజయ్‌భాస్కర్‌రెడ్డి, వల్లంరెడ్డి జగదీష్ రెడ్డి, పసుపులేటి ప్రసాద్, దేవండ్ల జయరామ్, సమాది వెంకయ్య పాల్గొన్నారు. జలదంకి బస్టాండ్ సెంటర్‌లో మండల కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్ రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, సురె వెంకటశేషారెడ్డిలు, జమ్మలపాళెంలో కేతిరెడ్డి రవిరెడ్డి, బుర్రి శ్రీనివాసులు, సింగమనేని మాదవలు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. బ్రాహ్మణక్రాకలో జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, నాయకులు వంటేరు గోవర్ధన్‌రెడ్డి, చేజర్ల హరిబాబురెడ్డిలు.. చినక్రాకలో పులి మాల్యాద్రి, వట్టికాల బాలయ్యల ఆధ్వర్యంలో, వేములపాడులో బోడిమండ్ల కృష్ణారెడ్డి, కృష్ణాపాడులో డాకా గోపాల్‌రెడ్డి, కొత్తపాళెంలో చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.



కొండాపురం: కొమ్మిలో..



కావలి పట్టణంలో..



అల్లూరులో..



అనుమసముద్రంపేట: కొండమీదకొండూరులో..



వింజమూరులో..



ఉదయగిరి : గానుగపెంటపల్లిలో..



సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో..



అనంతసాగరం మండల కేంద్రంలో..



సంగం చెక్‌పోస్టు సెంటర్‌లో..



చేజర్లలో..



మర్రిపాడు: చిన్నమాచనూరులో అన్నదానం



ఆత్మకూరురూరల్: మహిమలూరులో..



దుత్తలూరు గ్రామంలో..



వరికుంటపాడులో..



కలిగిరిలో..



దగదర్తిలో..



బిట్రగుంట: బోగోలు పార్టీ కార్యాలయంలో..

కొండ్రెడ్డికి సత్కారం



సంగం: మండలంలోని అన్నారెడ్డిపాళెం పాల సొసైటీ కేంద్రాన్ని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాడి రైతులు ఆయన్ను సత్కరించారు.

'బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ' నేడు

కలిగిరి: మండలంలోని కుమ్మరకొండూరులో గ్రామ స్థాయిలో బుధవారం 'బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ' కార్యక్రమం జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

ఎంపీడీఓకు సన్మానం



సీతారామపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయిప్రసాద్‌ను వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు బాలినేని నవీన్‌కుమార్, గోపి శశికుమార్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించి సకాలంలో వేతనాలు అందించేలా చూడాలన్నారు. అలాగే మండలాభివృద్ధికి పూర్తి సహకారం అందించాలన్నారు.

'బతికుండగానే రికార్డుల్లో చంపేశారు'



ఆత్మకూరురూరల్: అధికారుల నిర్లక్ష్యం కారణంగా బతికున్న మహిళా రైతును రెవెన్యూ రికార్డుల్లో చనిపోయినట్లు చూపించి ఇబ్బందులకు గురిచేశారని వైఎస్సార్‌సీపీ దళిత నాయకుడు తోడేటి అశోక్ ఆరోపించారు. మండలంలోని అప్పారావుపాళెనికి చెందిన మామిళ్ల పెంచలమ్మ అనే మహిళ చనిపోయినట్లు రికార్డుల్లో నమోదు చేయగా, అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హురాలిగా నష్టపోవాల్సి వచ్చిందని తెలిపారు. ఈమేరకు బాధిత కుటుంబాన్ని కలిసి ఆత్మకూరు తహసీల్దారు పద్మజాకుమారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. జీవించి ఉన్న వ్యక్తిని మరణించినట్లుగా రికార్డుల్లో చూపించడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

దుప్పట్ల పంపిణీ



కావలి (జలదంకి): కావలి పట్టణంలోని వైద్యుడు మంచికంటి రామస్వామి ఆయన సతీమణి దివంగత లక్ష్మీరేఖ జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం, దుప్పట్లను మంగళవారం పంపిణీ చేశారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో రామస్వామి సొంత నిధులతో బుడంగుంట, సార్వయపాళెం గిరిజన కాలనీవాసులకు అన్నదానం చేసి దుప్పట్లు ఉచితంగా అందించారు. సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు ప్రసాద్‌రావు, ఖాదర్‌బాషా, మంచికంటి రామస్వామి కుమారుడు, కోడలు వెంకట సారథ్, రక్షణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆత్మకూరు: పట్టణంలోని ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు, దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధినేత జె.ప్రణీత్ ఆర్థిక సాయం అందజేశారు. నువ్వూరుపాడు గ్రామానికి చెందిన పందిపాటి నందిని, చక్రధర్‌ల ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ప్రణీత్ మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో రూ.15 వేలు చొప్పున అందించారు. డాక్టర్ వెంకటసందీప్, డాక్టర్ కుమార్, అశోక్ ఉన్నారు.

కౌలు రైతులను గుర్తించాలి



సోమశిల: కౌలు రైతుల మండల మహాసభను అనంతసాగరం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలన్నారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నిలబడి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చిప్పు కొండయ్య, ముడిమి రాజయ్యలను ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కౌలు రైతు సంఘ రాష్ట్ర కమిటీ సభ్యుడు గంటా లక్ష్మీపతి, సీఐటీయూ మండల కార్యదర్శి అన్వర్‌బాషా పాల్గొన్నారు.

వైభవంగా నిమజ్జనం



సీతారామపురం: స్థానిక రాజుగారి కాలనీలో గత ఏడు రోజులుగా విశేష పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. చివరిరోజు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం, ఉట్టి మహోత్సవం జరిపించారు. వేలంపాటలో లడ్డూను రూ.21 వేలకు పాలగిరి అఖిల్ కుమార్‌రాజు, కలశాన్ని రూ.33 వేలకు వీరకుమార్ దక్కించుకున్నారు.

మహిమలూరులో..



ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరులో బెస్తరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి మంగళవారం నిమజ్జనోత్సవం జరిగింది. తొలుత ఉట్టి మహోత్సవం నిర్వహించి, భక్తులకు అన్నదానం చేసి స్వామివారి ప్రతిమను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో తహలీల్ ఫాతేహా

అనుమసముద్రంపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాలో మంగళవారం తహలీల్ ఫాతేహా కార్యక్రమాన్ని సజ్జదా హఫీజ్ పాషా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత రెండు రోజులుగా గంధ మహోత్సవం జరుగుతున్న విషయం తెలిసిందే. చివరి రోజైన మంగళవారం చదివింపులు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా చదివింపులు నిర్వహించి జపమాలను ప్రదర్శించారు.

దంపతులపై దాడి

జలదంకి: పాతకక్షల నేపథ్యంలో దంపతులపై ఐదుగురు దాడి చేసి గాయపరిచిన ఘటన మంగళవారం జమ్మలపాళెం వద్ద జరిగింది. పోలీసుల కథనం మేరకు.. జలదంకి మండలం గమళ్లపాళేనికి చెందిన రమేష్ తన భార్య కృష్ణకుమారిని తీసుకుని సముద్రతీరానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన భాస్కర్, రమేష్, పవన్, శీనయ్య, రవిలు పాతకక్షల నేపథ్యంలో దాడికి పాల్పడ్డారు. దంపతులకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కావలికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లతీఫున్నీసా తెలిపారు.

- మండలంలోని కృష్ణాపాడుకు చెందిన దంపతులు హజరత్తయ్య, మౌనికలు తమ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తమపై దాడి చేశారని జలదంకి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. హజరత్తయ్య, మౌనికలు ట్రాక్టర్‌లో గణేష్ నిమజ్జనం సందర్భంగా సముద్రతీరానికి బయలుదేరారు. అదే ట్రాక్టర్‌లో సంపత్, సాయి, మణి కూడా వెళ్లారు. ట్రాక్టర్ కావలి సమీపంలోకి వెళ్లిన సమయంలో మౌనికపై సంపత్, సాయి, మణి రంగులు చల్లారు. దీంతో వారి మధ్య గొడవ జరిగింది. అంతలో ట్రాక్టర్‌లోని వారు సర్ది చెప్పారు. అనంతరం అందరూ ఇంటికి వచ్చిన తర్వాత వారు మౌనిక ఇంటికి వెళ్లి గొడవ పడి దంపతులపై దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'పనితీరు మార్చుకోవాలి'

దుత్తలూరు: దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. ఆయన దుత్తలూరు పీహెచ్‌సీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలు, గదులను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించారు. దీంతో ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ వైద్యశాలను తనిఖీ చేస్తానని, ఈసారి అపరిశుభ్రంగా ఉంటే ఒప్పుకోనన్నారు.